Class -8 Work sheet-3

1. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

దేవవాసీలు అనే ఆలయనృత్యకారిణులు ఈ నృత్యం ప్రదర్శించేవారు. దేవదాసీ అంటే భగవంతునికి దాసీలు లేదా సేవకులుగా అంకితం చేయబడినవారు. భరతనాట్య నర్తకి వస్త్రధారణ హిందూ వధువు మాదిరిగా ఉంటుంది. ప్రత్యేక పద్ధతిలో చీర ధరిస్తారు. సంప్రదాయ ఆభరణాలతో అలంకరించుకుంటారు. కళ్ళకు కాటుక, అభినయించడానికి తగినట్లు తీర్చుకుంటారు. లయబద్ధంగా నర్తించడానికి కాళ్ళకు గజ్జెలు కట్టుకుంటారు. చేతులకు గోరింటాకు, కాళ్ళకు పారాణితో శోభిల్లుతూ, ఆహార్యం తోనే ఆకట్టుకునే విధంగా అలంకరణ ఉంటుంది. భరతనాట్యానికి సంగీతం కర్ణాటక శైలిలో ఉంటుంది. 1978 నుండి 1832 వరకు తంజావూరును పాలించిన సర్ఫోజీ కాలంలో పోనయ్య, వడివేలు, శివానందం, చిన్నయ్య అనే నలుగురు నట్టువనార్లు ఆధునిక భరతనాట్యాన్ని రూపొందించారు.

ప్రశ్నలు :

1. దేవదాసీ అంటే ఎవరు ?
2. నర్తకి వస్త్ర ధారణ ఎలా ఉంటుంది ?
3. ఆధునిక భరత నాట్యాన్ని రూపొందించినది ఎవరు ?
4. భరతనాట్యానికి సంగీతం ఏ శైలి లో ఉంటుంది?
5. ఆధునిక భరతనాట్యాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

II.ఇతిహాస కథలను ఆడుతూ చెప్పే నృత్యమే కథాకళి. నృత్యంగా కథాకళిలో ప్రతి భావం మానవ ప్రవర్తనను మార్చడానికి, ఆధ్యాత్మికతను సాధించడానికి వేదికవుతుంది. కథాకళి సంస్కృత కావ్యాలలో దాగివున్న రహస్యాన్ని వెలికితీసింది. ఈ రహస్యాన్ని విస్తృత సమాజానికి అందుబాటులోకి తెచ్చింది. కేరళ రాష్ట్రానికి చెందిన శాస్త్రీయ నాట్యకళారీతి కథాకళి, కథ అంటే కథ, కళి అంటే ఆట, కథల ఆట అని చెప్పవచ్చు.
ప్రశ్నలు

1. ఇతిహాస కథలను ఆడుతూ చెప్పే నృత్యం ఏది ?
2. కథాకళి ఏ రాష్ట్రానికి చెందినది ?
3. 'కళి' అంటే అర్థం ఏమిటి ?
4. కథాకళి దేనిని వెలికి తీసింది ?
5. కథాకళి దేనికి వేదిక అవుతుంది?

ప్రశ్నలు జవాబులు

1. జీవన గమనంలో వేటిని అధిగమించాలి.
2. దేవులపల్లి కృష్ణ శాస్త్రి గారి గురించి రాయండి.